




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే

# విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు :** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా

బాధిత కుటుంబాలకు అండగా

# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి, సెప్టెంబర్ 15,తరంగాలు :** బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు.రాయపర్తి మండలం గణేష్ కుంట

4

ప్రభుత్వ సంక్షేమాభివృద్ధిలో

# ఇంజనీర్ల పాత్ర కీలకం

**ప్రపంచంలో అద్భుతాలు సృష్టించాలన్నా.. సమాజాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లాలన్నా ఇంజనీర్ తోనే సాధ్యం**

**మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని,ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలి**

**విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, 15 సెప్టెంబర్, తరంగాలు:** ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల పాత్ర కిలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీరింగ్ డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్ల కృషి ఎనలేనిదన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని, ఆశయాలను, చేసిన సేవలను, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని

2

నా నియోజకవర్గ ప్రజల అవసరాలు

# తీర్చడమే నా ధ్యేయం



నెరవేరిన సూర్య తండా, ఎక్యా తండా వాసుల కల కొత్త బస్సు సర్వీస్ ను ప్రారంభించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**రాయపర్తి, సెప్టెంబర్ 15,తరంగాలు :** నా నియోజకవర్గ ప్రజల అభ్యర్థనలే నాకు ప్రాధాన్యం అని, మీ అవసరాలను తీర్చడం నా ధ్యేయమని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు.ఎన్నో దశాబ్దాలుగా రవాణా సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న రాయపర్తి మండలంలోని సూర్య తండా, ఎక్యా తండా గ్రామ ప్రజల కోరికలు సోమవారం నెరవేరాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా, వరంగల్ -సూర్య

2

శివాలమర్రి వృక్షాన్ని కాపాడటం

# మనందరి బాధ్యత

**అకాల వర్షాల కారణంగా శివాలమర్రి చెట్టు నేలకు ఓరిగిపోవడం విచారకరం**

**అటవీశాఖ,దేవాదాయశాఖ,పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం**

**శివాలమర్రి చెట్టు ను అధికారులతో కలిసి పరిశీలించిన**

**ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు:** ప్రజల విశ్వాసాలకు అనుసంధానమైన శివాలమర్రి వృక్షాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.ఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సమీపం లోని దాదాపు 100 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు గత రెండు,మూడు రోజులుగా

2

## ప్రభుత్వ సంక్షేమాభివృద్ధిలో

# ఇంజనీర్ల పాత్ర కీలకం



మొదటి తరువాయి

సూచించారు.ప్రపంచంలో అద్భుతాలు సృష్టించాలన్నా.. సమాజాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లాలన్నా ఇంజనీర్ తోనే సాధ్యమని అన్నారు. విశ్వేశ్వరయ్య సేవలను ఇంజనీరింగ్ అధికారులు ఆదర్శంగా తీసుకొని జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మోక్షగుండం జయంతి సందర్భంగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు హాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించి రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈవి శ్రీనివాసరావు, టిజిఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి ఇజ్జగిరి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లాకు ఉత్తమ సేవలందంచిన రిటైర్డ్ ఇంజనీర్లను సన్మానించారు.

# నా నియోజకవర్గ ప్రజల అవసరాలు తీర్చడమే నా ధ్యేయం





మొదటి తరువాయి

తండా- ఎక్యా తండా అన్నారం గ్రామాల మీదుగా నడిచే నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అదితిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రవాణా సౌకర్యం సోమవారం వాస్తవం కావడం పట్ల ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, గృహిణులు ఇలా ప్రతి ఒక్కరికీ ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు.తండా గ్రామాల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.జనహర్షం మధ్య బస్సు ప్రారంభంనూతన బస్సు సర్వీస్ ప్రారంభం సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందంతో మురిసిపోయారు. చాలా కాలంగా తమకు ఎదురైన రవాణా సమస్యలకు పరిష్కారం దొరకడంతో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఇకపై సౌకర్యవంతంగా ప్రయాణించే వీలుంటుందని, వరంగల్ పట్టణం వంటి కేంద్రాలకు చేరుకోవడం సులభమవుతుందని సంతోషం వ్యక్తం చేశారు.గ్రామస్తుల కృతజ్ఞతలుఈ కార్యక్రమంలో మాట్లాడిన గ్రామ పెద్దలు మా తండాకు ఎన్నాళు ్లగానో రవాణా సౌకర్యం కోసం ఎదురుచూశాం.ఆ కల నిజమైంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన కృషి వల్లే ఇది సాధ్యమైంది. ఆమెకు మా గ్రామస్తుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు..

## పెండింగ్ స్కాలర్షిప్‌లను వెంటనే

# విడుదల చేయాలి

మొదటి తరువాయి

ప్రైవేట్ కళాశాలల్లో 2022-23, 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను రూ. 570 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు బకాయిలో ఉన్నాయని, దీంతో ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ప్రభుత్వం స్కాలర్షిప్ లు చెల్లించకపోవడం మూలంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం మూలంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారని వేణుగోపాల్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పటికైనా విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# బెంచీలు ఏర్పాటు




**రాయపర్తి, సెప్టెంబర్ 15,తరంగాలు** : ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వేద తీరేందుకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 5 బెంచీలు అందజేశారు.రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకుల వినతి మేరకు గ్రామంలో ప్రధాన చౌరస్తాల వద్ద ప్రజలు కూర్చోడానికి వీలుగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5 బెంచిలు న ఏర్పాటు చేశారు.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్య తండా ఎంపీటీసీ పరిది పార్టీ ఇంచార్జి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, పార్టీ నాయకులు గ్రామ ప్రధాన కూడల్లలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివాలమర్రి వృక్షాన్ని కాపాడటం

# మనందరి బాధ్యత



మొదటి తరువాయి

కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నేలకు ఒరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడిపోయాయి. ఈ పరిణామాన్ని గమనించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు సోమవారం క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఈ శివాలమర్రి చెట్టు దాదాపు శతాబ్ద కాలం చరిత్ర కలిగి, ఐనవోలు దేవాలయ పరిసరాలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ చెట్టును రక్షించేందుకు అటవీశాఖ, దేవాదాయ శాఖ, పర్యావరణ నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం. అకాల వర్షాలతో ఈ చెట్టు నష్టపోవడం విచారకరం. దీన్ని రక్షించేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు, ఆధునిక పద్ధతులు అనుసరిస్తాం. శతాబ్దాల వృక్ష సంపదను కాపాడటం కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం



అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ధర్మకర్తలు, మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు



# పిహెచ్సి పరిధి మార్చాలి

జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత..
మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు
అంబటి మహేందర్ రెడ్డి




వైద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న అంబటి మహేందర్ రెడ్డి

**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15, తరంగాలు** : పిహెచ్సి పరిధి మార్చాలని జిల్లా వైద్యాధికారి బి .రవి రాథోడ్ కి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల పరిధిలోని ఇనుగుర్తి మండల కేంద్రంలోని పిహెచ్సి పరిధిలో కొనసాగుతున్న కల్వల అమీనాపురం, సప్పిడి గుట్ట మహమూద్ పట్నం, తౌర్య తండా,భూక్య రాం తండాగ్రామాలు గతంలో నెల్లికుదురు మండలంలో నుండి కేసముద్రం మండలంలో విలీనం కాబడిన నారాయణపురం, పిక్ల తండా, క్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ప్రాథమిక చికిత్స కోసం నెల్లికుదురు మండలంకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ మేరకు కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనికి మార్చి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించేలా ప్రజల దూర భారాన్ని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం పీహెచ్ లో విలీనం చేయాలని జిల్లా వైద్యాధికారిని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి బి.రవి రాథోడ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్‌గా

# సమ్మయ్య బాధ్యతల స్వీకరణ



**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు** : వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఎస్. సమ్మయ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో కమిషనర్ గా ఉన్న సుధీర్ బాబు బదిలీలో హైదరాబాద్ సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా పదోన్నతి రావడంతో వెళ్ళిపోయారు. దీంతో వరంగల్ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్యను అదనంగా ఈ బాధ్యతలను అప్పగిస్తూ తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ టి. కె. శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



సన్మానిస్తున్న రాజనాల శ్రీహరి

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15, తరంగాలు** :కాటూరి శ్రవణ్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయని గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయని గా ఎన్నికైన కాటూరి శ్రవణ్ కుమార్ ను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# "సేవా పక్షం" విజయవంతం చేయాలి

**డాక్టర్ వన్నల వెంకటరమణ**




సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు** : సెప్టెంబర్ 17 నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే "సేవా పక్షం" కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

జాతీయ పార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖిలా వరంగల్ మండలంలో మండల అధ్యక్షులు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కో కన్వీనర్ సంగీత్ , కర్నె రవీందర్, మండలం సేవ పక్ష కన్వీనర్ చంద్ర మోహన్ సమక్షంలో మండల పరిధిలో సేవా పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంటీస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణహాజరయ్యారు.

అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని,అదేవిధంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చేయవల్సిన కొన్ని కార్యక్రమాలు మహిళా మోర్చా తరుపున చిత్రాలేఖణం,స్వతంత్ర సమరయోధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు సన్మానించుకోవడం మండల స్థాయి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాలని, దివ్యంగులను సన్మానించుకొనుట, దీన దయాల్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మొక్క నాటడం ద్వారా ఈ 15 రోజులు చేయవల్సిందిగా పార్టీ ఆదేశించడంతో మండల నేతలకు చెయ్యవాల్సిన కార్యక్రమాలను డాక్టర్ వన్నాల వెంకట రమణవివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, కందిమల్ల మహేష్ , సిద్ధం నరేష్,మోహన చారి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, 15 సెప్టెంబర్, తరంగాలు:** ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమానికి 166 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 72, జిడబ్ల్యూ ఎంసీ 20, గృహ నిర్మాణ శాఖ 11, విద్యా శాఖ 9, డిఆర్డీఓ 7, ఇతర శాఖలకు సంబంధించిన 47 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు మతిస్థిమితం లేదు

**మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్**



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ

**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు:** కేటీఆర్ కు మతిస్థిమితం లేదని మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు నరుకుడు వెంకటయ్య, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్ అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విలేఖర్లతో వారు మాట్లాడారు. చిల్లరగా ,విచ్చల విడిగా మాట్లాడటం కెటిఆర్ కు అలవాటు,ఆయనకు తోడు మెప్పు కోసం వరంగల్ జిల్లా మాజీ మంత్రి,మీరు పంచాయతీ రాజ్ మంత్రిగా పని చేసిన కాలములో వరంగల్ జిల్లాను ఏమి అభివృద్ధి చేశారో ,ఎన్ని కొత్తగా గ్రామ పంచాయతీలు అయినాయి, ఎన్ని పంచాయతీ కార్యాలయాలు కట్టించారు.ఆయా గ్రామాలను అభివృద్ధి చేశారా,ఎన్ని నిధులతో చేశారు.సరే కొత్త,పాత గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు, అభివృద్ధి విషయంతో పాటుగా మొత్తం గ్రామాల సర్పంచ్ లకు ఎన్ని నిధులు ఇచ్చారు. వీటితో పాటు ఏకగ్రీవంగా ఐన గ్రామ పంచాయతీ లకు 20 లక్షల రూపాయలు ఇచ్చారా? గణాంకాలతో సహా జిల్లా,రాష్ట్ర చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.మీరు బీజేపీ పార్టీని ఆ పార్టీ నుండి 8 మంది ఎంపీలు కూడా ఉన్నారు.వారిని ఆ పార్టీ నీ ఎందుకు యూరియా పై నిలదీయడం లేదో ఆ సమాధానం కూడా ప్రజలకు చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీ పార్టీ నుండి 8 మంది ఎంపీలు ఉన్నా ఏమి లాభం లేదని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారు.

అయితే వారిని నిలదీయకుండా, వారి పార్టీని నిలదీయకుండా వారిపై ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. బారాసా నాయకులు కేంద్రంపై ఎందుకు పోరాటం చేయడం లేదు. బారాసా నాయకులు అత్మ పరిశీలన చేసుకోవాలి? ఎందుకంటే మీరు ఏది చెప్పిన ప్రజలు నమ్ముతున్నారని అనుకుంటున్నారు.అది మీ బ్రమ కానీ కేంద్రంపై ఎందుకు పోరాటం చేయడం లేదు అని అనుకుంటలేరా? మీ చీకటి ఒప్పందంలో ఇవి భాగమే ప్రజలు బారాసా,బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మరని అన్నారు.ఈ కార్యక్రమములో ఐదుగురు దేవస్థానం డైరెక్టర్ గంటి కుమారస్వామి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిత్రుడు దుబాసి రమేష్‌కు
# మాతృవియోగం

**దుబాసి లక్ష్మి నర్సమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు**



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మిత్రుడు దుబాసి రమేష్ కు మాతృవియోగం జరిగింది.ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బాంబే క్లాత్ స్టోర్ షాపింగ్ హాల్ యజమాని ఎమ్మెల్యే మిత్రుడు దుబాసి రమేష్ తల్లి దుబాసి లక్ష్మి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి లక్ష్మి నర్సమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మిత్రునితోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, ములుగు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్, భవానీ ప్రసాద్ తో స్థానిక నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం



**కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్. 15, తరంగాలు:** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం ఇంజినీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ “భారత ఇంజనీరింగ్ రంగానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు చేసిన సేవలు అపారమైనవి. ఆయన కృషి వల్లే అనేక జలవనరుల ప్రాజెక్టులుఆవిష్కృతమయ్యాయి. దేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపించిన విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి, క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విశ్వేశ్వరయ్య గారి సేవలను స్మరించుకున్నారు

## బాధిత కుటుంబాలకు అండగా
# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు



మొదటి తరువాయి

గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునవత్ దల్ప నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపాయలు 3000 ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా జగన్నాధపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపాయలు మూడు వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వెంకటేశ్వర పల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అజ్మీర సందీప్ ను పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపాయలు 3000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ మునవత్ సుజాత నర్సింహా నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు మునవత్ రవి, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, ఉబ్బాని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఎండి యాకూబ్, స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య రంజాన్, భూక్య రవీందర్, డి కొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య,ఛత్రు నాయక్, పార్టీ నాయకులు వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన కుడా చైర్మన్
# ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



పరకాల సెప్టెంబర్ 15 తరంగాలు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా)లో చైర్మన్‌గా తన భాద్యతలను విజయ వంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సంవత్సర కాలంలో చేపట్టిన ప్రగతి నివేదిక రిపోర్ట్ ను అందించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రానున్న రోజుల్లో వరంగల్ ను స్మార్ట్ సిటిగా మార్చటానికి అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు.

## బస్కే రాజుకుమార్ భౌతిక దేహానికి
# ఎమ్మెల్యే నాగరాజు నివాళి



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 15,తరంగాలు :** గుండెపోటుతో మృతి చెందిన బస్కే రాజుకుమార్ భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాలవేసి నివాళులర్పించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బస్కే రాజ్ కుమార్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి రాజ్ కుమార్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ మోక్షగుండం
# విశ్వేశ్వరయ్య జయంతి



**పరకాల సెప్టెంబర్ 15 తరంగాలు:** ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంజనీర్స్ డే సందర్భంగా మండలంలో పనిచేస్తున్న పంచాయతీరాజ్ ఏఈ నోముల శ్రీలత హౌసింగ్ ఏఈ పోకల ఆకాంక్ష లను మండల పరిషత్ అబివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అంటే కేవలం చదువు మాత్రమే కాదని దేశ అభివృద్ధికి ఒక దిశ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయత్ ఆపరేటర్ ఏలేటి
# సోమిరెడ్డికి ఘన నివాళులు



**పరకాల సెప్టెంబర్ 15 తరంగాలు** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం, ఈ పంచాయత్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి ఆత్మహత్య చేసుకుని మరణించినందున మండల ప్రజా పరిషత్ పరకాల కార్యాలయంలో మండల పరిషత్ అబివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం యంపీడీఓ మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసిందని ఆత్మ హత్య సమస్యకు పరిష్కారం కాదని ఎవరుకూడా బలవన్మరణానికి పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ ఆకాంక్ష ఈ పంచాయత్ ఆపరేటర్లు రమేశ్ అనిత ఈ .జీ.యస్ ఆపరేటర్లు శ్రీకాంత్ ,మొగిలి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మానుకోటలో ప్రతీ వార్డు పరిశుభ్రంగా ఉండాలి

**మానుకోటలో ప్రతీ వార్డు పరిశుభ్రంగా ఉండాలి**
**సీజనల్ వ్యాధులు ప్రభల్లెలకుండా జాగ్రత్తలు వహించాలి**
**మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఫైర్..**
**బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఆరా**
**మున్సిపాలిటీలో పారిశుధ్యం పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు**



**మహబూబాబాద్,ప్రతినిధి,సెప్టెంబర్.15,తరంగాలు** :మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సోమవారం మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరగబోయే బతుకమ్మ పండుగ ఏర్పాట్ల గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా మణులకు బతుకమ్మ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వేజెండ్ నాన్ వెజ్ కూరగాయల మార్కెట్ కి 90 లక్షల నిధులు మంజూరు చేయించిన ఇప్పటికీ పనులు అసంపూర్తిగా ఉన్నందున మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్ అయ్యారు వీలైనంత త్వరగా వాటి పనులు పూర్తి చేయాలని అంతే కాకుండా మున్సిపల్ పట్టణ కేంద్రంలో పారిశుద్ధ్యం లోపిస్తుందని అధికారులు ఎవరైనా పారిశుద్ధ్యం పనులపై పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంచాలి



**దివ్యాంగులు మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా**



**పాలేరు ఆర్సీ ,15 సెప్టెంబర్ (తరంగాలు )** తిరుమలాయపాలెం మండలమండల పరిషత్ కార్యాలయం ముందు సోమవారం దివ్యాంగులు .ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో దివ్యాంగులు నినాదాలు చేస్తూ పెన్షన్ పెంపు కోసం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించి,దివ్యాంగులకు పెన్షన్‌ను వాగ్దానం చేసినట్లే రూ.4000 నుంచి రూ.6000కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమలాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, వితంతువులకు, ఇతర పెన్షన్ దారులకు రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా పెన్షన్‌ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పెన్షన్ పెంచకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తిరుమలాయపాలెం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను సంఘీభావం ప్రకటించడం జరిగింది . వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి, మండల మహిళా అధ్యక్షురాలు. షేక్ సైదాబీ,ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య జిల్లాలోని వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, పించన్ దారులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాజీ వెంకన్న, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు
# క్షేత్ర పర్యటన




**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.15, తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ మేడం ప్రవళిక ఆధ్వర్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం, పదవ తరగతి, విద్యార్థులను క్షేత్ర పర్యటన కొరకు మహబూబాబాద్ లోని వెన్నెల హాస్పటల్ సందర్శించి డాక్టర్ కళ్యాణ్ జ్యోత్స్న స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ రెడ్డి చిన్నపిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ శుభ్రత, పరిశుభ్రత ,సీజనల్ వ్యాధుల, గురించి, ల్యాబ్, స్కానింగ్ ,ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, రకరకాల విభాగాలు, విద్యార్థులకు చూపిస్తూ పని చేసే విధానం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడం జరిగింది, విద్యార్థులు, చురుకుగా పాల్గొని అవసరమైన విషయాలు నోట్స్లో రాసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుడు సురేందర్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయ తీకార్యాలయం ముట్టడి



## కాకరవాయిలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

**పాలేరు ఆర్సీ,15 సెప్టెంబర్ (తరంగాలు)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో రెండు నెలల నుండి మంచినీటి కరువు ఏర్పడడంతో ,మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కాకరవాయి లో భారీ ఎత్తున మహిళలు గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో నిరసన. తెలుపుతూ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం గ్రామ ప్రజలు ముట్టడించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కొత్తపల్లి వెంకన్న, మాట్లాడుతూ వర్షాకాలంలోనే మంచినీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కాకరవాయి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు..

# బాధిత కుటుంబానికి ఒక క్వింటా బియ్యం అందజేత



**కేసముద్రం, సెప్టెంబర్.15 తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ పరది కేసముద్రం విలేజిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముడుసుల పద్మ కుటుంబానికి టిపిసిసి ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్ ఒక క్వింటా బియ్యం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెర శాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సోష కండ్ల సుభాష్ రెడ్డి ,బోళ్ల గట్టయ్య ,మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ, పెండ్యాల లక్ష్మణ్ ,మాజీ వార్డు మెంబర్ మేకల లచ్చుమ్మ,వెన్ను ఎల్లయ్య ,మూడుసుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం నిర్మాణానికి ఎన్నారై దంపతులు లక్ష విరాళం



**పాలేరు ఆర్సీ, 15సెప్టెంబర్ ( తరంగాలు)** పట్టణాల్లో స్థిరపడినా సరే జన్మనిచ్చిన ఊరిపై మమకారం చూపుతున్నారు కూసుమంచి గ్రామస్తులు. కూసుమంచి మండల కేంద్రంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయంలో భాగస్వామ్యం అయ్యేందుకు కూరపాటి వీరయ్య కుటుంబం ముందుకు వచ్చింది. అద్భుతమైన రాతి శిల్పాలతో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ ఆలయం నిర్మాణం కోసం ఖమ్మంలో స్థిరపడిన వ్యాపారవేత్త, కూసుమంచి వాసి కూరపాటి వీరయ్య కుమారుడు కూరపాటి కిషోర్ కుమార్ కోడలు మాధవి దంపతులు (ఎన్ఆర్ఐ) ఆలయ నిర్మాణం కొరకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు సంబంధిత చెక్ ను సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, సభ్యులు దామోదర్ రెడ్డి, చెన్న నాగన్న, వీరవెల్లి వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, మాదాసు ఉపేందర్ రావు, చెన్నమోహన్ రావు, భారి వీరభద్రం, అర్వపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి, గుండా శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అర్వపల్లి జనార్దన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, ఖగేందర్ గౌడ్, వెంగళరావు, తంగెళ్ల చంద్రయ్య, విజయ్ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు





**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్. 15, తరంగాలు:**కేసముద్రం మండలంలోని ఆయా గ్రామాలలో తొమ్మిది రోజులపాటు నిర్వహించే బొడ్డెమ్మ పండగ వేడుకలను ఆయా గ్రామాలలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజుల ముందు నిర్వహించే బొడ్డెమ్మ పండుగ వేడుకలను కన్నె పిల్లలు,మహిళలు సాయంత్రం సంధ్యా సమయములో పుట్ట మట్టి తీసుకొని వచ్చి తొమ్మి దొంతరలు లేదా ఐదు లేదా మూడు అమ్మవారి ప్రతిరూపంగా భావించి (గద్దెలుగా) పేర్చి తయారుచేసి ఎర్రమట్టితో అలికి, పసుపు, కుంకుమ పూలతో అలంకరించి గౌరీ దేవి రూపంలో తల్లికి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో నిర్వహిస్తారు. బొడ్డెమ్మ చరిత్ర కొన్ని కథనాల ప్రకారం బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ కంటే ముందు నుంచి ఉంది. క్రీస్తుశకం 8వ శతాబ్దంలో అంతకంటే ముందు నుంచే ఈ పండుగ ఆచరణలో ఉందని భావిస్తున్నారు. రామాయణ ,మహాభారత, భాగవత ఘట్టాలను, శివపార్వతి, సీతారాముల కళ్యాణ ఘట్టాలను జానపదుల పాటల రూపంలో బొడ్డెమ్మ పండుగలో జరుపుకుంటారు.ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిలో ఒక భాగం ఇది మహిళలు తమ సాంస్కృతిక సాంప్రదాయాలను గుర్తించుకోవడానికి ఆనందించడానికి ఒక వేదికగా అందిస్తుంది.

# విధుల్లో చేరిన గ్రామ పరిపాలన అధికారులు

**విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి తహసిల్దార్ లూథర్ విల్సన్ . గ్రామ పంచాయతీలు 40 పరిపాలనాధికారులు 15 మంది**



**పాలేరు ఆర్సీ,15 సెప్టెంబర్ ( తరంగాలు)** నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ పరిపాలన అధికారులు అంకితభావంతో పనిచేయాలని మండల తహసిల్దార్ లూథర్ విల్సన్ పేర్కొన్నారు .తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గ్రామ పరిపాలన అధికారుల పాలన మొదలైనట్లుగా కనిపిస్తుంది. తిరుమలాయపాలెం మండలంలో సోమవారం తహసిల్దార్ కు 15 మంది గ్రామ పరిపాలన అధికారులు రిపోర్టు చేయడం జరిగింది. తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా 40 గ్రామపంచాయతీలు ఉండగా 40 గ్రామపంచాయతీలో గాను 15 మంది గ్రామ పరిపాలన అధికారులు రిపోర్ట్ చేసినట్లుగా రేపటినుండి క్లస్టర్ల వారిగా వీరు విధులు నిర్వహించవలసి ఉన్నది.బొడ్డు నరేందర్, కనకం భూపతిరావు హస్నాబాద్, బానోత్ రవికుమార్ బచ్చోడు,గుండ్ల రమేష్ బీరోలు, ముజాహిద్ పురం, ఎస్కే అన్వర్ పాషా తిరుమలాయపాలెం, రాజారం, షేక్ నాగుల్ మీరా తెట్టెలపాడు, తురక వీరభద్రం మేడిదేపల్లి, షేక్ నన్నే సాహెబ్ జల్లెపల్లి 2, వ షేక్ నన్నే సాహెబ్ పిండిప్రోలు, వాంకుడోత్ ధర్మ పాతర్లపాడు, భూక్య జమ్మూ మహమ్మదాపురం మోద్ నూర్ ఉన్నిసా, కుమ్మరి కుంట్ల సుగుణ, ఈ 15 మంది గ్రామ పరిపాలన అధికారులు ఈరోజు విధులలో చేరుతున్నట్లుగా తిరుమలాయపాలెం మండల తాసిల్దార్ ఆఫీస్ లో రిపోర్ట్ చేసి జి పీ వోలు తహసిల్దార్ లూథర్ విల్సన్ కు మొక్కను బహుకరించి శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్, లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.